మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
శుక్రవారం 10 మే 2024 పేజీలు 8

## ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా పాటించాలి : కలెక్టర్

**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా వివిధ రాజకీయ పార్టీలు తాము చేస్తున్న బహిరంగ సభలు, ఎస్.ఎం.ఎస్., ప్రచారాలను ఎన్నికల నిబంధనల ప్రకారం 48గంటల వ్యవధిలో ఎలాంటి అభ్యంతకరమైన, రాజకీయపరమైన అంశాలతో కూడిన సంక్షిప్త సందేశాలు, బల్క్ ఎస్ఎంఎస్ లపై ఎన్నికల సంఘం నిషేధం విధించడం జరిగిందని అన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పోలింగ్ కు ముందు 48 గంటల సైలెన్స్ పిరియడ్‌లో ఎవరు కూడా రాజకీయపరమైన ఎస్ఎంఎస్ లు, బల్క్ ఎస్ఎంఎస్ లను పంపకూడదని కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో సూచించారు. సామాజిక మాధ్యమాలలో వచ్చే బల్క్ ఎస్ఎంఎస్ లను నిశితంగా పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. సైలెన్స్ పీరియడ్ లో నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘిస్తూ ఎవరైనా అభ్యంతరమైన ఎస్ఎంఎస్ లు, రాజకీయపరమైన బల్క్ ఎస్.ఎం.ఎస్ లు పంపినట్లయితే విచారణ జరిపి భారత శిక్ష స్మృతి (ఐపీసీ) ప్రజా ప్రాతినిధ్య చట్టం 1951, ఎన్నికల ప్రవర్తనా నియమావళి 1961 ప్రకారం జారీ చేయబడిన సూచనలు/ ఆదేశాల మేరకు బాధ్యులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అదేవిధంగా ఎస్ఎంఎస్ లను పంపడానికి అయ్యే ఖర్చులను కూడా పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ ఉదయ్ కుమార్,స్పష్టం చేశారు.

- మూడు పార్టీల ఎజెండాలో ఇదే ప్రధానాంశం
- ఆరోపణలు, ప్రత్యారోపణలతో హోరెత్తిస్తున్న ప్రచారం
- ఈసారైనా జాతీయ హోదా దక్కేనా ?



## ఎన్నికల ప్రచారాస్త్రంగా..
# పాలమూరు-రంగారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** నిత్యం కరువుకాటకాలకు గురౌతూ వెనుకబడిన ప్రాంతంగా పేరుగాంచిన మహబూబ్‌నగర్ జిల్లాలో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం జాతీయా హోదాకోసం ఎదురుచూస్తుంది. గత టిఆర్‌యస్ ప్రభుత్వ హయాంలో మహబూబ్‌నగర్ జిల్లాలో 10 లక్షల ఎకరాకు సాగునీటినే అందించాలనే ఉద్దేశ్యంతో ఈ పథకాన్ని చేపట్టారు. 2015 జూన్ 11న ఈ ప్రాజెక్టుకు శంకుస్థాప చేశారు. 70 టియంసిల నీటిని ఎత్తిపోయడం ద్వారా సాగునీరు అందించేందుకు డిజైన్ రూపొందించారు. మహబూబ్‌నగర్ జిల్లాకు 7 లక్షలు, రంగారెడ్డి జిల్లాకు 2.7 లక్షల ఎకరాలకు, నల్గొండ జిల్లాకు 0.3 లక్షల ఎకరాలకు సాగునీరు అందించనున్నారు. అదే విధంగా హైద్రాబాద్ మహానగరానికి తాగు నీటిని కూడా అందించేందుకు ఈ గొప్ప పథకాన్ని చేపట్టారు. ఈ ప్రాజెక్టు క్రింద రిజర్వాయర్లు, ఆనకట్ట, ప్రధాన కాలువలు నిర్మాణం జరిగింది. అయితే వేలకోట్ల వ్యయం చేసి చేపట్టిన ఈ ప్రాజెక్టు వివిధ కారణాల వల్ల నత్తనడకన నిర్మాణం కొనసాగుతుంది. ఇంతకాలం పర్యావరణ అనుమతులు లేకపోవడం వల్ల నేషనల్ గ్రీన్ ట్రీబ్యునల్ కోర్ట్ నుండి ఎట్టకేలకు అనుమతులు రావడంతో పనులు వేగవంతమై జాతీయ హోదా దక్కుతుందని ఈ ప్రాంత వాసులు సంబర పడ్డారు. అయితే మారిన రాజకీయ సమీకరణల నేపథ్యంలో ప్రాజెక్టు పురోగతి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్నట్లు తయారైంది. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఈ జిల్లా ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాలమూరు-రంగారెడ్డి పథకంపై ఫోకస్ పెట్టి ఊకదంపుడు ఉపన్యాసాలు ఇచ్చారు. జిల్లాలో మారుమూల ప్రాంతాలకు సైతం తాగునీరు సాగునీరు అందించే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాగునీటి పారుదల శాఖా అధికారుల పర్యవేక్షనలో జరుగుతున్న పనులు ప్రస్తుతం పడకేశాయి. అయితే ఈసారి జరుగుతున్న లోక్‌సభ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్, బిజెపి, బిఆర్‌యస్ పార్టీలు పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఈ మూడు పార్టీలు కూడా మహబూబ్‌నగర్ జిల్లాలో ఎన్నికల ప్రచారాస్త్రంగా వాడుకుంటున్నాయి. తమ హయాంలోనే ఈ ప్రాజెక్టు రూపకల్పన జరిగిందని ఒక్కరు అంటుంటే కాదు మా హయాంలోనే మంజూరి అనుమతులు తీసుకొచ్చాము అని అంటున్నారు. ఇంకొకరు ఈ ప్రాజెక్టుకు నిధులు

మిగతా 2లో

## నేడు పేటకు ప్రధాని నరేంద్ర మోడీ రాక

- పాలమూరు బీజేపీ ఎంపి అభ్యర్థి డికె అరుణ గెలుపుకై మద్దతుగా ప్రధాని ప్రచారం
- నారాయణపేటలో మోడీ సభ జరగడం తమ అదృష్టంగా భావిస్తున్న బీజేపీ నాయకులు



**నారాయపేటటౌన్, మేజర్‌న్యూస్:** స్వతంత్రం వచ్చిన నాటి నుండి ఇంతవరకు ఏ ప్రధాని నారాయణపేట కు రాలేదు జిల్లా ఏర్పడిన తర్వాత మొట్టమొదటి సారిగా ఎన్నికల ప్రచార కార్యక్రమం సందర్భంగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రి హోదాలో అడుగు పెడుతున్నరు. లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్ర మోదీ నేడు పేటకు అడుగు పెట్టి పాలమూరు బీజేపీ పార్టీఅభ్యర్థి డికె అరుణ మద్దతుగా ఆయన ప్రచారం చేయనున్నారు. నేడుపేట నియోజకవర్గంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో జరగనున్న జనసభలో ముఖ్య అతిథిగా హాజరైతున్న వేళ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సభకు సంబంధించిన ఏర్పాట్లు చక చక జరిగిపోయాయి. జూనియర్ కాలేజ్ గ్రౌండ్‌లో ప్రాంగణం ఈ సభకు వేదిక కానుందున్న పార్లమెంట్ ఎన్నికల ప్రచార కార్యక్రమం కావడంతో అధికార యంత్రాంగం, రాష్ట్ర జిల్లా, బీజేపీ శాఖ ప్రతిష్టాత్మకంగా తీసుకుని పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఈ నేపథ్యంలో గత రెండు రోజుల నుంచి సభ ప్రాంగణంలో ఏర్పాట్లు వేగంగా అడుగులు వేసింది. ఈ సభను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున జన సమీకరణ చేయడానికి సభ ప్రాంగ ణంలో భారీ వేదిక నిర్మాణంతో పాటు వేదికకు రెండు వైపులా జనం కూర్చోవడానికి అనువుగా సభా ప్రాంగణాన్ని సిద్ధం చేశారు. ముఖ్య నేతలు, అధికారులతో సమావేశానికి అనుకూలంగా ఉండడానికి సభ వేదిక వెనుక మరొక ప్రాంగణాన్ని నిర్మించారు. నారాయణ పేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అన్ని శాఖల అధికారులతో సంప్రదింపులు చేస్తూ సభ కోసం కావాల్సిన ఏర్పాట్లను పర్యవేక్షించారు. మోదీ రాక కోసం హెలిప్యాడ్‌లను సిద్ధం చేశారు. ప్రధాని భద్రత అధికారుల

మిగతా 2లో

## సంక్షేమ పాలన కావాలంటే..
## కాంగ్రెస్ రావాలి..

- రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎంపీ అభ్యర్థి మల్లురవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




**వెల్దండ మేజర్‌న్యూస్:** ప్రజాసంక్షేమ పాలనకావాలంటేకాంగ్రెస్‌పార్టీ కేంద్రంలో అధికారంలోకి రావాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మల్లురవికి మద్దతుగా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రచారానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసిన సోనియా గాంధీ రుణం తీర్చుకోవడానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి మల్లురవిని గెలిపించాలని రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కోరారు. ఇందిరమ్మ ఇళ్లు కావాలన్న, పించన్‌లు మంజూరు కావాలన్న, పాలమూరు ప్రాజెక్ట్ పూర్తి కావాలన్న, సంక్షేమ పథకాలు అందాలన్న కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్లు రవి , జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ మంత్రి చిత్త రంజన్ దాస్, మోతి లాల్ నాయక్, భూపతిరెడ్డి, సంజీవ్ కుమార్, జంగయ్య యాదవ్, పర్వత్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, పుల్లయ్య, ఎర్ర శీను, కృష్ణ ముదిరాజ్ , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తనకు రాజకీయ బిక్ష పెట్టిన చిన్నమందడిని
# అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

- కార్పోరేట్ కంపెనీలకు కొమ్ము కాస్తున్న బీజేపీ ప్రభుత్వం
- మరోసారి ఆ పార్టీ అధికారంలోకి వస్తే పేదల బతుకులు చిన్నాభిన్నం
- ఇండ్లు లేని పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తాం
- పంద్రాగస్టు లోపు రుణమాఫీ చేసి స్థానిక ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను బొందపెడతాం
- ఓటమిని జీర్ణించుకోలేని మాజీ మంత్రి పిచ్చివాగుడు మానుకోవాలి
- ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో మల్లు రవిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి







**పెద్దమందడి, మేజర్ న్యూస్:** తాను చిన్నమందడి నుంచి ఎంపీటీసీగా గెలిచి, పెద్దమందడి ఎంపీపీగా ఎన్నికై అక్కడి నుంచి వనపర్తి ఎమ్మెల్యేగా పోటీ చేసిన అనతికాలంలోనే తనను ఎమ్మెల్యేగా గెలిపించిన వనపర్తి నియోజకవర్గ ఓటరు మహాశయులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని , తనకు రాజకీయ బిక్ష పెట్టిన చిన్నమందడి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి తెలిపారు. గురువారం పెద్దమందడి మండలంలోని బలిజపల్లి, జంగమాయపల్లి, పామిరెడ్డిపల్లి, ముందరితండా, దొడగుంటపల్లి, చిన్నమందడి, చీకురుచెట్టు తండా, వీరాయిపల్లి,అల్వాల, మంగంపల్లి, గట్లఖానాపూర్, వెల్టూరు, మోజర్ల, మద్దిగట్ల, అమ్మపల్లి, పెద్దమందడి, మనిగిల్ల, జగత్‌పల్లి గ్రామాలలో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన కార్నర్ మీటింగ్‌లో

మిగతా 2లో

## నేడు పేటకు ప్రధాని నరేంద్ర మోడీ రాక

(మొదటి పేజీ తరువాయి)

ఆదేశాల అనుగుణంగా ఎస్పీ యోగేష్ గౌతమ్ భద్రత చర్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షి స్తున్నారు. ఎన్నికల ప్రసారం భాగంగా నారాయణపేట జిల్లాలో మోడీ సభ జరగ డం తమ అదృష్టంగా భావిస్తున్న బీజేపీ నాయకులు సభను కనివిని ఎరుగని రీతిలో విజయవంతం చేయడానికి సన్నాహాలు చేసుకున్నారు.

## పాలమూరు-రంగారెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

సమకూర్చి పనులు చేపట్టిన ఘనత తమదేనని గొప్పలు చెప్పుకుంటున్నారు. ఎన్నో అవంతారల మధ్య కొనసాగుతున్న ఎత్తిపోతల పథకం నిర్మాణ పనులు అర్ధంతరంగా నిలిచిపోవడంతో ఈ ప్రాజెక్టు ద్వారా నిర్దేశించిన చివరి ఆయాకట్టు వరకు సాగునీరు అందుతుందో లేదో అనే డైలమా నెలకొంది. ఈ ప్రాజెక్టుకు జాతీయ హెూదా కల్పిస్తే కేంద్రం నుండి ప్రత్యేక నిధులు వచ్చే అవకాశం ఉంది. జాతీయ హెూదాపై ఎవరికి వారుగా ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటు లోక్‌సభ ఎన్నికల ప్రచారాన్ని హెూరెత్తిస్తున్నారు. సిట్టింగ్ ఎంపి టిఆర్‌యస్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశిచంద్‌రెడ్డి, బిజెపి అభ్యర్థి డికె అరుణలు మహబూబ్‌నగర్ జిల్లాలో ఎక్కడ ప్రచారం జరిగిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంపైన్నే ఫోకస్ పెట్టి ఓట్లు అడుగుతున్నారు. ఈసారైన ఎన్నికల తర్వాత ఏ ప్రభుత్వం వచ్చిన పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి జాతీయ హెూదా దక్కుతుందా అని రైతులు ఆశలు పెట్టుకున్నారు.

## యువశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదానం చేసిన ఆమ్రోజి రాములు



**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** రక్తదానం - మహాదానం - యువశక్తి ఫౌండేషన్ - వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు- గురువారం పాలమూరు జిల్లా మదిగట్ల గ్రామానికి చెందిన అలివేల అనారోగ్యంతో గవర్నమెంట్ హాస్పిటల్ అడ్మిట్ అవడంతో ఆమెకు వెంటనే ఓ పాజిటివ్ బ్లడ్ కావాలని డాక్టర్స్ నిర్ధారించడంతో ఖిల్లాగణపురం మండలం గట్కడపల్లి గ్రామానికి చెందిన ఆమ్రోజి రాములు వెంటనే స్పందించి ఒక నిండు ప్రాణాన్ని కాపాడడానికి ముందుకు వచ్చి రక్తదానం చేశాడు. ఈ కార్యక్రమంలో యువశక్తి ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కాగితాల మధు, గట్టిగాడపల్లి దేవేందర్, కానిస్టేబుల్ మహేష్ నాయుడు, ల్యాబ్ టెక్నీషియన్ ఆనంద్ పాల్గొన్నారు.

## ఐదు లీటరుల నాటుసారా పట్టివేత



**రేవల్లి మేజర్‌న్యూస్:** తలుపునూరు తండాకు చెందిన మూడవత్ రేఖ్య బుదవారం ఉదయం 6 గంటల సమయంలో తన ఇంటి నుంచి 5 లీటర్ల సారాను తీసుకొని నడుచుకుంటూ తలుపునూరు గ్రామంలో అమ్మడానికి వెళుండగా నమ్మకమైన సమాచారం మేరకు ఉదయం ఆరు గంటల సమయంలో తలుపునూరు గ్రామ శివారులో పట్టుకోవడం జరిగింది ఈ ఐదు లీటర్ల సారా పై కేసు నమోదు చేయడం జరిగింది ఎస్ ఐ తిరుపతి రెడ్డి తెలిపారు.

## మెడికల్ కళాశాల వసతి గృహాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్



**నారాయణ పేట మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా మెడికల్ కళాశాలకు సంబంధించిన విద్యార్థుల కోసం అన్ని సదుపాయాలు, సౌకర్యాలతో వసతి గృహాన్ని ఏర్పాటు చేయాలని నారాయణపేట జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. నారాయణపేట పట్టణంలోని బృందావన్ కాలనీలో గల గొల్ల బాలప్ప అపార్ట్ మెంట్ లో మెడికల్ కళాశాల విద్యార్థుల కోసం తయారు చేస్తున్న వసతి గృహాన్ని గురువారం కలెక్టర్ పరిశీలించారు. విశాలమైన గదులలో నలుగురు విద్యార్థులు ఉండేలా అన్ని వసతులు కల్పించాలని కాంట్రాక్టర్ కు సూచించారు. ఇంకా మిగిలిపోయిన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆస్పత్రి సూపరి%శీ%టి%శీ%డెంట్ డాక్టర్ రంజిత్ కుమార్, అపార్ట్ మెంట్ యజమాని గొల్ల బాలప్ప తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల్లో నమ్మకం కోల్పోయిన బిఆర్ఎస్, కాంగ్రెస్ - బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్




**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీల పై ప్రజలు పూర్తిగా నమ్మకం కోల్పోయారని, ఈ ఎన్నికల్లో ప్రజలు బిజెపిని భారీ మెజారిటీతో గెలిపిస్తున్నారని బిజెపి పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్లమెం టరీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ఏడు నియోజకవర్గాలలో ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందని కాంగ్రెస్ బిఆర్ఎస్ లో ప్రజలను మోసం చేసేందుకు బిజెపిపై రాజ్యాంగ మారుస్తారని తప్పుడు వ్యాఖ్యలు చేయడం జరుగుతుందని దానిని తిప్పికొట్టి బిజెపిని గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో కొనసాగుతున్న ప్రజా వ్యతిరేక పాలన వల్లే పార్లమెంట్ ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక స్థానాలలో బిజెపికి విజయం సాధిస్తుందని ఆయన అన్నారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీకి ఉందని నేడు రిజర్వేషన్లు మార్పు రాజ్యాంగం ఎత్తివేత అంటూ రాజకీయ లబ్ధికి కుట్రలు చేస్తున్నారని వాటికి కొట్టి బిజెపిని గెలిపించాలని కోరారు. సమన్యాయం అభివృద్ధి సంక్షేమం బిజెపితోనే సాధ్యమవుతుందని అగ్రవర్ణాలలోని పేదలకు కూడా రిజర్వేషన్లు కల్పించిన చరిత్ర మోడీకి ఉందని అన్నారు. 272 స్థానాలలో కాంగ్రెస్ పార్టీకి పోటీ చేసేందుకు అభ్యర్థులేని పరిస్థితిలో ఉందని అమాయకులను మోసం చేయవద్దని కోరారు ప్రధాని నరేంద్ర మోడీ ముచ్చటగా మూడోసారి బాధ్యతలు చేపట్టడం జరుగుతుందని తన విజయంతో ఈ ప్రాంతంలో రైల్వే లైన్లు పారిశ్రామిక కారిడార్ కేంద్రీయ విశ్వవిద్యాలయాల ఏర్పాటు చేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. జమ్మూ కాశ్మీర్లో రిజర్వేషన్లను అమలు చేయడం జరుగుతుందని వివరించారు దేవాలయాలు పర్యాటక రంగం అభివృద్ధి పై దృష్టి సారించడం జరుగుతుందని దీనివల్ల పేదలకు ఉపాధి కల్పన జరుగుతుందన్నారు ఈ సమావేశంలో నాయకుడు కట్టా సుధాకర్ రెడ్డి జక్కా రఘునందన్ రెడ్డి రామకృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి - జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ ఫైనాన్స్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఐకెపి వరి కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన వరి ధాన్యాన్ని విక్రయించాలని నాగర్ కర్నూల్ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ వెంకటేష్ ఫైనాన్స్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని వారు సందర్శించారు ఈ సందర్భంగా వారు మాయిచ్చర్ మీటర్ తో తేమ శాతాన్ని పరిశీలించారు. 14 శాతం తేమ ఉంటేనే వడ్లు కొనుగోలు చేయాలని సూచించారు. వడ్లు మొదటి ఏ గ్రేడు క్వింటాల్కు 2203 రూపాయలు, సాధారణ గ్రేడు 2183 రూపాయలు ఒక క్వింటాలుకు ధర ఉంటుందని అన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వచ్చేటప్పుడు భూమి పట్టా పాస్ పుస్తకం,ఆధార్ కార్డు మరియు బ్యాంకు అకౌంట్ పాస్ పుస్తకం మరియు ఏఈఓ ధ్రువీకరణ పత్రం వంటివి తీసుకొని రావాలని సూచించారు. వీటి ద్వారా ట్యాబ్ యందు నమోదు చేయబడుతుంది కాబట్టి నేరుగా రైతు యొక్క బ్యాంకు ఖాతాకు జమ చేయబడుతుంది కావున అందరూ రైతులు సకాలంలో అమ్మటానికి ఐకెపి కేంద్రాలు 1)పెద్దూరు 2) గట్టునెల్లికుదురు. 3) గట్టు రాయిపాగుల. 4)గౌతం పెల్లి. 5)తెలకపల్లి టు. 6)కారువంగా 7)నడిగడ్డ ఏడు సెంటర్లు ఐకెపి ద్వారా నిర్వహిస్తున్నారని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో డిపిఎం వెంకటేష్ ఫైనాన్స్ తోపాటు ఏపిఎం నిరంజన్ ఏఈఓ రాధిక, కమిటీ సభ్యులు స్వాతి, సీసీలు నరసింహ, సుకునయ్య, వివో ఏలు పరహత్ బేగం, మహేశ్వరి, ఆంజనేయులు భార్గవి, రైతులు పాల్గొన్నారు.

# రెప్కో హెూమ్ ఫైనాన్స్ బ్రాంచ్ ప్రారంభం

### - నూతన గృహనిర్మాణాల కోసం కొనుగోలు కోసం రుణాలు - ప్రారంభించిన సిఐఓ పాండియరాజన్






**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రెప్కో హెూమ్ ఫైనాన్స్ నూతన బ్రాంచ్ ప్రారంభించారు. ఛీఫ్ ఇన్ఫర్‌మేషన్ ఆఫీసర్ పాండియరాజన్ మహబూబ్‌నగర్ కొత్త బ్రాంచ్‌ను గురువారం ప్రారంభించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత 25 సంవత్సరాలుగా పాన్‌ఇండియా మొత్తం బ్రాంచ్‌లు నడుపుత౹న్నట్లు తెలిపారు. అతి తక్కువ ఒడ్డీతో 9.90 శాంతంతో ఋణాలు అందిస్తున్నట్లు తెలిపారు. ఇంటి గృహనిర్మాణ ఋణాలు, కమర్షియల్ ఇండ్లు, ఒపెన్ ప్లాట్ల కొనుగొలు, ఇంటి మరమత్తుల కోసం ఋణాలు తమ బ్రాంచ్‌లో ఇస్తున్నట్లు తెలిపారు. ఐటి ఉన్నవారికి 5 లక్షల నుండి 10 కోట్ల వరకు ఋణాలు ఇస్తాము అని, అదేవిధంగా ఐటి లేని వారికి 5 లక్షల నుండి 30 లక్షల వరకు ఋణాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి జనరల్ మేనేజర్‌మ సుధీర్ సంగపల్లి, మేనేజర్ వినోద్‌కుమార్, అసిస్టెంట్ మేనేజర్ రాఘవేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

ఓటర్లను, ప్రజలనుఉద్దేశించి ఆయనమాట్లాడుతూ గత పది సంవత్సరాల పాటు కేంద్రంలో అధికారంలో ఉన్నబీజేపీ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఏమాత్రం న్యాయం చేయలేదని, కార్పోరేట్ కంపెనీల కు బీజేపీ ప్రభుత్వం దేశ సంపదను దోచి పెట్టిందని పేదలు మాత్రం ట్యాక్సీలు కట్టలేక ఆర్థికంగా చితికిల పడిపోయారని మరోసారి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తే పేద ప్రజలకు తినడానికి కూడా తిండి దొరకదని, కార్పోరేట్ కంపెనీలచేతిలో భారతదేశ పౌరులు కీలుబొమ్మల వుతారని ఆయన ఆరోపించారు. గత పది సంవత్సరాల పాటు డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరుతో పేద ప్రజలను వంచించిన బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించి కాంగ్రెస్ పార్టీపై రేవంత్ రెడ్డి పట్ల నమ్మకంతో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలను గెలిపించి తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేలా ప్రజలు ఓట్లువేశారని, అదేవిధంగా ఎంపీ ఎన్నికల్లో కూడా చేతి గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో 15 ఎంపీ స్థానాలను గెలుచుకుని కాంగ్రెస్ పార్టీకి ఇస్తే దేశ వ్యాప్తంగా కూటమి స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొంది రాహుల్ గాంధీ ప్రధాని మంత్రి అయితే ఆయన కేబినెట్‌లో మల్లు రవి కేంద్ర మంత్రి కావడం ఖాయమని, దాంతో నాగర్ కర్నూల్ పార్లమెంట్‌పరిధిలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలకు పెద్ద ఎత్తున కేంద్ర ప్రభుత్వనిధులు వస్తాయనిదాంతోవిద్య, వైద్యం, పేదలకు అందుబాటులోకి వస్తాయని ఆయన అన్నారు. వచ్చే ఆగస్టు 15వ తేదీ లోపు తెలంగాణ రాష్ట్రంలోని రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీ చేసి తీరుతామని ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రుణమాఫీ ప్రకటనపై కట్టుబడి పని చేస్తున్నారని, రైతులందరికీ ఎన్నికల కోడ్ ముగిసే నాటికి రుణమాఫీ చేసి తీరుతామని, రైతులు అధైర్య పడకుండా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన మల్లు రవిని గెలిపించి పార్లమెంట్‌కు పంపాలని ఆయన అన్నారు. ప్రజలుఇచ్చిన ఓటమి దెబ్బను తట్టుకోలేక తీవ్రమైన మనోవేదనతో ఉన్న మాజీ మంత్రికి ఈ ఎన్నికల్లో కూడా మరోసారి కర్రు కాల్చి వాత పెడతారని, కారు షెడ్డుకు వెళ్లి డ్రైవర్ ఇంట్లో కూర్చున్నప్పటికీ మాజీ మంత్రికి బుద్ధి రావడం లేదని ఆయన మండిపడ్డారు. ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ హస్తం గుర్తుపై ఓటు వేసి మల్లు రవిని ఎంపీగా గెలిపించాలని ఆయన ఓటర్లకు, ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తూడి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ రఘు ప్రసాద్, ఆయా గ్రామాల కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, సిద్ధయ్య, శ్రీశైలం, మహేందర్, చిట్యాల వెంకటయ్య, జయంతి, రాధాకృష్ణ, సుదర్శన్, అశోక్ రెడ్డి, విట్ట వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి , దామోదర్, చింతకాయల వెంకటేష్, మహేష్, తిరుపతయ్య యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, వివేక్, రవిసాగర్, కరుణాకర్ రెడ్డి, డీలర్ శ్రీనివాసులు, రామకృష్ణారెడ్డి, రామచంద్రయ్య గౌడ్, పుట్టమోని నారాయణ, చాపల సత్యారెడ్డి, గౌని వెంకటేశ్వర్ రెడ్డి, రమేష్ యాదవ్, బాలు, కె.వెంకటస్వామి, టైలర్ రవి, తిరుపతి రెడ్డి, సుంచరమోని వెంకటయ్య, శివ యాదవ్, రాములు యాదవ్, గట్టు యాదవ్, బాలస్వామి నాయుడు, పర్వతాలు యాదవ్, పుట్టలయ్య యాదవ్, ఉప్పరి బీచుపల్లి, ముష్టి రాములు యాదవ్, రమేష్ యాదవ్ తదితరులు ఉన్నారు

## కాంగ్రెస్ పార్టీలో చేరిక



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గుడేబల్లూర్ గ్రామం మాజీ సర్పంచ్ తనయుడు, ఉమ్మడి మండల మాజీ వైస్ ఎంపీపీ గజ్జి ఆంజనేయులు, పలువురు బిఆర్ఎస్ కార్యకర్తలు గురువారం ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం ఎమ్మెల్యే వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పాలమూరు లోక్ సభ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాజప్ప గౌడ,కృష్ణ మూర్తి, విజయప్ప గౌడ్, గోపాల్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, హరి, చంద్రకాంత్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## జన జాతర సభను విజయవంతం చేయండి

### - మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పల్లె సూరేష్



**కృష్ణ మేజర్‌న్యూస్:** నేడు శుక్రవారం మక్తల్ పట్టణంలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ భారీ జన జాతర సభను విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడుపల్లె సురేష్ గురువారం పత్రిక సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సారథ్యంలోనే రాష్ట్రం సుభీక్షంగా ప్రజాపాలన కొనసాగుతుందన్నారు. మహబూబ్నగర్ లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా జన జాతర సభకు ముఖ్యఅతిథిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. పాలమూరు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కంకణ బద్ధులై కృషి చేయాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు అత్యధిక సంఖ్యలో ఆ భహిరంగ సభ పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆన్వర్, మహేష్, సర్పరాజ్, సబ్జార్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## మే13న వేతనంతో కూడిన సెలవు ఆ రోజు ఆన్ని కార్యలయిలకు సెలవు

**నారాయణపేట మేజర్‌న్యూస్:** ఈనెలల 13న పోలింగ్ జరగనుండటంతో జిల్లాలోని అన్ని ప్రభుత్వకార్యాలయాలు, కార్పొరేషన్ సంస్థలకు, పరిశ్రమాలకు, ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం వేతనంతో కూడిన సెలవును ప్రకటించిందనీ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఒక ప్రకటనలో తెలిపారు. నెగోషి యబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్ట్ 1881 కింద ఈ మేరకు సెలవు ప్రకటిస్తూ మార్చి 19న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఉత్త ర్వులు జారీ చేశారు. అలాగే తెలంగాణ ఫ్యాక్టరీస్ అండ్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్-1974 కింద ఫ్యాక్ట రీలు, షాపులు, ఇండస్ట్రియల్ అండర్టేకింగ్స్, ఎస్టాబ్లిష్మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు పోలింగ్ రోజు వేతనంతో కూడిన సెలవు ప్రకటి స్తూ మార్చి 22న రాష్ట్ర కార్మిక శాఖ ప్రత్యేక ప్ర ధాన కార్యదర్శి రాణికుముదిని ఉత్తర్వులు జారీ చేశారు. ప్రైవేటు సంస్థలు తమ ఉద్యోగుల కు సెలవు ఇవ్వని పక్షంలో కార్మిక, ఎన్నికల చట్టాల కింద కఠిన చర్యలు తీసుకుంటామని ఆదే శించారు.

## వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి



**కోయిలకొండ మేజర్‌న్యూస్:** మండలంలో ఉన్న ఇబ్రహీం నగర్ గ్రామపంచాయతీ లోని వరి పంటలు పండించిన రైతులు వరి కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని వివో ఏలు రాజు, చెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఇబ్బందులు కలగకుండా రెండురోజుల్లో రైతుల పండించిన వరి ధాన్యానికి రైతుల అకౌంట్లో డబ్బులు జామవుతున్నాయని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు వరి ధాన్యాన్ని తీసుకువచ్చేటప్పుడు నాణ్యమైన ధాన్యాన్ని తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో, గ్రామస్తులు నర్సింలు, నందు , రైతులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యాశాఖ కమిషనర్ పై చర్య తీసుకోవాలి : టిఎస్‌యుటిఎఫ్




**పాలమూరు మేజర్‌న్యూస్:** టెట్‌పై ఎన్సిటిఈ వివరణను వెల్లడించ కుండా నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యాశాఖ కమీషనర్ పైచర్య తీసుకోవాలని టీఎస్‌యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులువెంకటేష్ రవికుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల పదోన్నతుల సంక్షోభానికి కారణమైన ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వివాదం పరిష్కారం పట్ల విద్యాశాఖ కమీషనర్ నిర్లక్ష్యాన్ని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ మహబూబ్ నగర్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. జిల్లా కేంద్రంలోని యుటిఎఫ్ కార్యాలయంలో జరిగిన జిల్లా ఆఫీస్ బేరర్స్ సమావేశం లో జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్‌లు మాట్లాడుతూ ప్రధానోపాధ్యాయుల పదోన్నతులకు టెట్ అవసరం లేదని పేర్కొంటూ ఏప్రిల్ 8న ఎన్సీటిఈ పంపిన వివరణ లేఖను వెల్లడించకుండా అందరూ టెట్ కు అప్లై చేసుకునే విధంగా చేసిన పాఠశాల విద్యా కమీషనర్ పై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్కూల్ అసిస్టెంట్ పదోన్నతులకు ఎన్సీటిఈ నిబంధనలు పాటించాలని గత సెప్టెంబర్ 29 న హైకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల కారణంగా అన్ని క్యాడర్ల పదోన్నతులు నిలిపివేశారు. ఏ క్యాడర్ పదోన్నతులకు టెట్ అవసరమో ఎన్సీటిఈ నుండి వివరణ తీసుకోవాలని ఉపాధ్యాయ సంఘాలు పలుమార్లు అభ్యర్థించిన మీదట ఫిబ్రవరి 14 న విద్యాశాఖ కమీషనర్ ఎన్సీటిఈ కి వివరణ కోరుతూ లేఖ వ్రాశారు. మార్చిలో టెట్ నోటిఫికేషన్ ఇచ్చిన సందర్భంగా ఇన్ సర్వీసు టీచర్లు టెట్ కు దరఖాస్తు చేయాలా లేదా? చేస్తే ఏ ఏ కేటగిరీ టీచర్లు చేయాలి అనే మీమాంసతో ఉపాధ్యాయులు తీవ్ర గందరగోళానికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. టెట్ దరఖాస్తు గడువు ఏప్రిల్ 10 వ తేదీ కావడంతో ఈ లోగా వివరణ ఉత్తర్వులు రాకపోవటం చేతటెట్ గడువు పొడిగించాలని ఉపాధ్యాయ సంఘాలు కోరిన మీదట గడువును ఏప్రిల్ 20 వరకు పొడిగించారని తెలిపారు. ప్రధానోపాధ్యాయుల పదోన్నతికి టెట్ అవసరం లేదని, పాఠశాల స్థాయి మారిన సందర్భంలో మాత్రమే పదోన్నతులకు టెట్ అవసరమని ఏప్రిల్ 8 నే ఎన్సీటిఈ స్పష్టం చేసిందన్నారు. ఉపాధ్యాయ సంఘాలు పదే పదే అడిగినప్పటికీ క్లారిఫికేషన్ రాలేదన్నారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్సీటిఈ నుండి మరికొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే పదోన్నతులు చేపట్టాలని డిమాండ్ చేశారు. సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఎన్. కిష్టయ్య, ఎం.వేణుగోపాల్, శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.ఉమాదేవి, ఆర్.నర్సిములు, జిల్లా కోశాధికారి వి.భాస్కర్, జిల్లా కార్యదర్శులు మన్యం, రాములు, అజయ్, కిష్ట్యా నాయక్, వెంకటయ్య, హేమంత్ కుమార్, కృష్ణయ్య, కె. శివరాజ్ పాల్గొన్నారు.

# ఉమామహేశ్వర దేవస్థానాన్ని దర్శించుకున్న కేంద్రమంత్రి మురుగన్





**అచ్చంపేట అర్బన్ మేజర్‌న్యూస్:** అచ్చంపేట నియోజకవర్గంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన ఉమామహేశ్వర దేవస్థానాన్ని కేంద్ర సమాచార, పశుసంవర్ధక, మత్స్యశాఖ సహాయ మంత్రి లోగనాథన్ మురుగన్ స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్నారు మొదటి సారిగా దేవస్థానానికి వచ్చిన కేంద్రమంత్రినీ దేవస్థాన సిబ్బంది పూజారులు స్వాగతం పలికి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు స్వామి వార్ల తీర్థ ప్రసాదాలు అందించి శాలువా కప్పి సన్మానించారు అనంతరం దేవస్థాన ప్రాంగణంలో కలియ తిరుగుతూ అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులను అడిగి తెలుసుకున్నారు రానున్న రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఆద్వర్యంలో దేవస్థానాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు కార్యక్రమంలో మంగ్యానాయక్. వేముల నరేందర్. జగదీశ్వర్ రెడ్డి. కొండల్ రెడ్డి. నాగరాజు. రెనయ్య. బల్మూరి జానకి. గోపాల్ యాదవ్. బ్రహ్మాచారి.పత్య నాయక్.స్థానిక నాయకులు జ్యోతి. శ్రీను నాయక్.అనిల్. తిరుపతయ్య. పండు.అచ్చంపేట బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# గిరిజన సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## - తెలంగాణ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బేల్యా నాయక్



**కోయిలకొండ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం గిరిజన సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలంగాణ ఎస్టీ కార్పొరేషన్ చైర్మన్ బే ల్యా నాయక్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ఉన్న విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి కృషి చేసింది అని తెలిపారు. పది సంవత్సరాలు పాలించిన బిజెపి కులాల మధ్య చిచ్చు పెట్టి అధికారంలోకి రావడానికి ఎన్నో ప్రయత్నాలు చేస్తుందని ఆరోపించారు. నరేంద్ర మోడీ నల్లధనాన్ని బయటికి తీసుకు వస్తానని చెప్పి, నల్లధనాన్ని తీసుకురాకుండా ప్రజలను మభ్యపెట్టి మళ్లీ అధికారంలోకి రావడానికి ప్రయత్నిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణలో ఉన్న ఎంపీ సీట్లు అన్ని కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకోవడం ఖాయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో, గిరిజన ఆదివాసి సంఘం అధ్యక్షులు లింగం నాయక్, జిల్లా గిరిజన ఆదివాసి సంఘం వైస్ చైర్మన్ రాము నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జి రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వై.విధ్యాసాగర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు మహేందర్ నాయక్ , నాయకులు యాదవ్ కుమార్, రాజు నాయక్, రవి నాయక్, విటల్ నాయక్, తావుర్య నాయక్, లక్ష్మణ్ నాయక్ , అఖిల్ నాయక్, మనోజ్ కుమార్, రాములు నాయక్ ,కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.

# మొక్కల ఆవశ్యకత గురించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి

## - ఘనంగా అంతర్జాతీయ మొక్కల దినోత్సవం



**బిజినపల్లి మేజర్ న్యూస్:** మొక్కల ఆవశ్యకత వాటి ప్రాముఖ్యత పైన రైతులకు పూర్తి అవగాహన ఉండాలని సస్యరక్షణ అధికారి ఆర్ సునిత అన్నారు గురువారం అంతర్జాతీయ మొక్కల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని ఖానాపూర్ గ్రామంలో గల రైతు వేదిక వద్ద అంతర్జాతీయ మొక్క దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా రైతు వేదిక ఆవరణలో మొక్కలు నాటి వాటి ఆవశ్యకత గురించి రైతులకు వివరించారు అనంతరం రైతులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలను కాపాడాలని చెట్లు అధికంగా ఉన్న ప్రాంతాలలో వర్షాలు పుష్కలంగా కురుస్తాయని మొక్కలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని సూచించారు పురుగుల మందులను సురక్షితంగా వినియోగించుకోవాలని జీవన యంత్రాలను వాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో కెవికె సైంటిస్టు రాజశేఖర్ ఏఈఓ శారద సస్యరక్షణ అధికారులు రవిశంకర్ సుధా గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

## బీజేపీలో చేరిన నడిమింటి శ్రీనివాస్

### - డీకే అరుణ స్పందనపై హర్షం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** రజకులను ఎస్సీ జాబితాలో కలిపే అంశం పట్ల మహబూబ్‌నగర్ పార్లమెంటు అభ్యర్థి డి.కె అరుణ సానుకూలంగా స్పందించడపై నేషనల్ ధోబి రిజర్వేషన్ సంఘ్ జాతీయ కన్వీనర్ నడిమింటి శ్రీనివాసులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం ఆయన సంఘం ముఖ్య నాయకులతో వెళ్లి డీకే అరుణను ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. రజకులను ఎస్సీ జాబితాలో కలిపే అంశంపై మెమోరండం అందజేశారు. ఈ సందర్భంగా డికె అరుణ స్పందిస్తూ కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని, పార్లమెంటులో చర్చిస్తానని హామీ ఇచ్చారు. దింతో రజక సంఘాల తరపున ఆమెకు ధన్యవాదాలు తెలిపారు. ఎస్సీ అంశంపై డీకే అరుణ స్పందించడం పట్ల మహబూబ్నగర్ పార్లమెంటు స్వతంత్ర అభ్యర్థిగా బరిలో ఉన్న నేషనల్ ధోబి రిజర్వేషన్ సంగ్ జాతీయ అధ్యక్షులు నడిమిటి శ్రీనివాస్ బిజెపిలో చేరారు. బిజెపి మహబూబ్నగర్ పార్లమెంటు అభ్యర్థి డీకే అరుణ ఆయనకు కాషాయపు కండువా వేసి బీజేపీ లోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల రజక నాయకులు పాల్గొన్నారు.

## సబండ వర్గాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుంది ఎమ్మెల్యే జిఎంఆర్



**మూసాపేట్, మేజర్‌న్యూస్:** అనంతరం చక్రాపూర్, పోల్కంపల్లి, జాలంపేట, గ్రామాలలో పలువురు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి వారికి కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శెట్టి శేఖర్ మండల యూత్ అధ్యక్షులు లక్ష్మీకాంతరెడ్డి, మాజీ జెడ్పిటిసిలు రామన్ గౌడ్, బాల నరసింహులు, చక్రపూర్ లక్ష్మీనారాయణ, సుర్తి తండా గోపాల్ నాయక్, తిమ్మాపూర్ సురేష్ పోల్కంపల్లి యాదయ్య, తిరుపతయ్య గౌడ్, గడ్డం మహేందర్, గురకొండ అంజనేయులు, బ్రహ్మయ్య, ఉప్పరి రమేష్, టీ వెంకటేష్, లక్ష్మారెడ్డి, మాజీ ఎంపిటిసి కృష్ణయ్య, మాజీ సర్పంచ్ శివరాములు, జాలంపేట గ్రామ అధ్యక్షులు బోడి వెంకటేష్,

## కందూరులో బిఆర్ఎస్ నుండి బిజెపిలో చేరికలు



**అడ్డాకుల మేజర్‌న్యూస్:** కందూర్ గ్రామానికి చెందిన యువకులు మరియు చౌడాపల్లి గ్రామం నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ బిఆర్ఎస్ కు చెందిన కార్యకర్తలు గురువారం బిజెపి పార్టీలో చేరారు కాంగ్రెస్ పార్టీకి చెందిన బూత్ అధ్యక్షుడు బోయ రమేష్ కుమ్మరి నాగరాజ్ చౌడేపల్లి వినోద్. బోయ నరసింహ . గొల్ల గోపి ముచ్చర్ల రమేష్ .చౌడపల్లి శ్రీధర్ గౌడ్ శ్రీకాంత్. మధు నాయుడు చాకలి విజయ్. బంగారు శివ. సాగర్ ,వడ్డే శివ వెంకటేష్ తదితర కార్యకర్తలు 25 మంది పార్టీలో చేరారు వీరికి బిజెపి అసెంబ్లీ ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా అధికార ప్రతినిధి గట్టుమల్లేష్ మరియు గుడిబండ రవి ఆధ్వర్యంలో జాయిన్ కావడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి గట్టు మల్లేష్ ,గుడిబండ రవి మండల%oi% అధ్యక్షుడు బుచ్చన్న యాదవ్ జిల్లా నాయకుడు సురేందర్ రెడ్డి గొల్ల ధర్మయ్య యాదవ్ ఇతర కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# బిజెపి పాలనలోనే సామాజిక న్యాయం

- రిజర్వేషన్ల రద్దుపై సీఎం రేవంత్ రెడ్డి అసత్యపు ప్రచారాలను నమ్మవద్దు
- పార్లమెంట్ అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలి
- మే 11న జరిగే అమిత్‌షా పర్యటనను విజయవంతం చేయాలి
- కేంద్ర ప్రసార, పశుసంవర్ధక శాఖా మంత్రి ఎల్. మురుగన్



**అచ్చంపేట మేజర్‌న్యూస్:** దేశంలోని ప్రజలందరికీ సామాజిక న్యాయం జరగాలంటే బిజెపి ప్రభుత్వంతోనే సాధ్యమని మోడి తిరిగి అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసత్యపు ప్రచారాలు చేస్తున్నారని, కేంద్ర ప్రసార, పశుసంవర్ధక, మత్స్యశాఖ మంత్రి ఎల్. మురుగన్ అన్నారు.గురువారం నాడు అచ్చంపేట పట్టణంలోని భాజాపా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ వల్లే దేశంలో సామాజిక న్యాయంతో పాటు అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వంలో 27 ఓబిసి, 12 ఎస్సీ, 10 మహిళా, 9 ఎస్టీ వర్గాల వారికి చోటు కల్పించడమే మోడీ సామాజిక న్యాయానికి నిదర్శనమని 12 మంది ఎస్సీ మంత్రులలో తాను ఒకరిని అని అన్నారు. ఈ ఎన్నికలలో భాజాపా 400 సీట్లు గెలిచి ముచ్చటగా మూడవసారి కూడా మోడీనే ప్రధానమంత్రి కావడం గ్యారెంటీ అని అన్నారు. మోడీ వల్లే నాగర్‌కర్నూల్ పార్లమెంట్‌లో 2 వేల నాలుగు వందల కోట్ల రూపాయలతో ఆసియాలోనే అతి పెద్ద, ఇండియాలోనే మొట్టమొదటిగా సోమశిల ఐకాన్, హైవే బ్రిడ్జి నిర్మాణం మంజూరి చేసి పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు.గద్వాల నుండి దోర్నకల్ రైల్వే ల్కెన్ కొరకు సర్వే చేయించి మంజూరి కొరకు ప్రతిపాదనలు పంపడం జరిగిందని, మామిడి పండ్ల ఫుడ్ ప్రాసెసింగ్ ఇండస్ట్రీ మంజూరు లాంటి అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని గుర్తు చేశారు. మోడీ చేసిన అభివృద్ధి పనులను ప్రజలు గుర్తించారని, అభివృద్ధి మోడీతోనే సాధ్యమని ప్రజలు నమ్ముతున్నారని అన్నారు. 70 సంవత్సరాలలో ఎవ్వరూ చేయని విధంగా కాశ్మీర్‌లో 370 ఆర్టికల్‌ను తీసుకురావడం జరిగిందని అన్నారు. 500 సంవత్సరాల పోరాటం చేసినా దక్కని ఆయోధ్య రామాలయ నిర్మాణాన్ని మోడీ నెరవేర్చి భారతీయుల స్వప్నాన్ని సాకారం చేశారని అన్నారు. పేదల సంక్షేమం, అభివృద్ధికై పిఎం ఆవాజ్‌యోజన, ఉజ్వల యోజన, గ్రామీణ సడక్ యోజన, అమృత్ భారత్ లాంటి పథకాల ద్వారా 400 సబ్సిడీకే గ్యాస్ సిలిండర్, ఒక్కో వ్యక్తికి 5 కిలోల చొప్పున రేషన్, ఇంటింటికి మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మోడీ గొంతులో ఊపిరి వున్నంత వరకు రిజర్వేషన్లను తీయనీయదని, గత అసెంబ్లీ ఎన్నికలలో పేరేడ్ గ్రౌండ్‌లో మందకృష్ణ మాదిగతో కలిసి ఎస్సీ వర్గీకరణ హామీ, నిన్న వరంగల్ మీటింగ్‌లో రిజర్వేషన్లపై ఇచ్చిన క్లారిటీ, ఎస్సీ, ఎస్టీ, బిసి రిజర్వేషన్లలో కుదింపు చేయకుండా అగ్రవర్ణాల నిరుపేదలకు 10 శాతం ఈడబ్ల్యూఎస్ కల్పించడం, 2014లో రాష్ట్రపతిగా దళిత సామాజిక వర్గానికి చెందిన రామ్‌నాథ్ కోవింద్‌తో పాటు నేడు ఆదివాసి మహిళ అయిన మురుముర్‌ను రాష్ట్రపతిగా ఈ దేశానికి అందిచడము మోడీ సామాజిక న్యాయానికి నిదర్శనము కాదా అని గుర్తు చేశారు. కాంగ్రెసు పార్టీయే రంగనాథ్ కమీషన్ ద్వారా ఎస్సీ, ఎస్టీల రిజర్వేన్లను తొలగించాలని ప్రయత్నించారు అని అన్నారు. కిషన్‌రెడ్డి కేంద్రమంత్రిగా జోగులాంబ అమ్మవారి గుడిని అభివృద్ధి చేసిట్లుగానే ఉమామహేశ్వర దేవాలయాన్ని కూడా చేయుటకు ప్రతిపాదనలు పంపించడం జరిగిందని అన్నారు. 30 సంవత్సరాల తన రాజకీయ ప్రస్థానంలో పోతుగంటి రాములు నిస్వార్థంగా, సాదాసీదాగా జీవిస్తూ ప్రజలకు సేవలందిస్తూ వచ్చారని, ఆయన వారసుడ్కెన పోతుగంటి భరత్ ప్రసాద్‌ను పార్లమెంట్ అభ్యర్థిగా పువ్వు గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించినట్లయితే అలంపూర్, మున్ననూర్%–% బూత్‌పూర్ హైవేలు, గద్వాల నుండి దోర్నకల్ రైల్వే ల్కెన్‌లతో పాటు ఇక్కడ ఆయుర్వేద యూన్సివర్సిటిని మంజూరి చేయిస్తాడని హామీ ఇచ్చారు. మే 11న చివరి పార్లమెంట్ ప్రచారం ముగింపునకు వనపర్తికి కేంద్రమంత్రి అమిత్‌షా వస్తున్నారని అట్టి మీటింగ్‌కు భాజాపా శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంగ్యా నాయక్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, రాష్ట్ర, జిల్లా నాయకులు నరేందర్ రావు, జగదీశ్వర్ రెడ్డి, కొండల్ రెడ్డి, నాగరాజు, సైదులు, అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి ముక్యాల రేణయ్య, జిల్లా మహిళా అధ్యక్షురాలు జానకి, స్థానిక నాయకులు గోపాల్ యాదవ్, పత్యా నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో చేరికలు. : ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని యన్మంగండ్ల, తీగలపల్లి, గుబ్బడి గుచ్చ తాండా లకు చెందిన బీఆరెస్ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ ఎత్తున ఎంఎల్ఏ అనిరుద్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాంచంద్రయ్య బంక వెంకటయ్య హమీద్ మహేక్ ఆశన్న నరెందర్ కోస్గి రాజు మహేష్ లో ఆద్వర్యంలో మహిళ కార్యకర్తలు కోస్గి సరోజవెంకటయ్య కోస్గి కాశమ్మ శేఖర్ తీగలపల్లి గ్రామ తీగలపల్లి గ్రామంలో బిసి ప్రసాద్.బి శీను.తోకల శివ కృష్ణయ్య. శ్రీనివాసులు మధు గౌడ్.శేఖర్ గౌడ్.లక్ష్మీనారాయణ పార్టీలో చేరారు.

## క్యాంపస్ ప్లేసెమెంట్ డ్రైవ్‌లో 34 మంది విద్యార్థుల ఎంపిక



**మహబూబ్‌నగర్ పియు మేజర్ న్యూస్:** పాలమూరు యూనివర్సిటీ పరిధిలో ఏప్రిల్ మాసంలో క్యాంపస్ కాలేజీలు మరియు అనుబంధ కాలేజీ విద్యార్థులకు యూనివర్సిటీలో అన్నపూర్ణ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తెలంగాణ రాష్ట్రం వారు గురువారం క్యాంపస్ సెలక్షన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ప్లేస్మెంట్ అధికారి డాక్టర్ ఎస్ఎస్ఎన్ అర్జున్ కుమార్ మాట్లాడుతూ, ఎంబిఎ, ఎంకామ్ విద్యార్థులు ఈ సెలక్షన్స్‌లో పాల్గొన్నారని, పరీక్ష – ఇంటర్వ్యూలో ప్రత్యేక ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఫైనల్ లిస్టు సెలెక్ట్ చేశారని, ఒకేసారి 32 మంది క్యాంపస్ విద్యార్థులు,2 అనుబంధ కాలేజీ విద్యార్థులు ఎన్నిక అయ్యారని, త్వరలో ఉపకులపతి ప్రొఫెసర్ లక్ష్మీకాంత్ రాథోడ్, రిజిస్ట్రార్ డా మధుసూదన్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా చంద్రకిరణ్‌ల సమక్షంలో నియామక పత్రాలు అందజేస్తామని అన్నారు. కార్యక్రమం లో అధ్యాపకులు, ఉద్యోగార్థులు పాల్గొన్నారు.

## అక్కడ మధ్యం మహా పిరం

**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని కాకర్ల పహాడ్ గ్రామ సమీపంలో ఉన్న పర్వతాపూర్ మైసమ్మ దేవాలయ ప్రాంగణంలో భక్తుల కోర్కెలు తీర్చుకునేందుకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకుంటారు. అమ్మవారికి పూజలు చేసిన తర్వాత అక్కడ ఏర్పాటు చేసిన విందుకు తోడుగా మధ్యం సేవించే వారికి ఎలాగో అవసరం అని అక్కడ ఆలయ ప్రాంగణంలో ఆలయ కమిటీ సభ్యులు, కార్యనిర్వహణాధికారి కనుసన్నలలో పది నుండి ఇరవై పైగా మధ్యం దుకాణాలు వెలిశాయి. నిర్వాహకులు ఇదే అదునుగా భావించి బీర్లు, క్వార్టర్‌లు ఒక్కొక్కటికి 60 నుండి 70 రూపాయలు అధికంగా భక్తులతో తీసుకుని సొమ్ము చేసుకుంటున్నారు. ఇందేంటని అధికంగా అమ్ముతున్నారు అని అడుగగా ఇంతే అమ్ముతామని ఏం చేసుకుంటారో ఎవరికైనా చెప్పుకో అని ధీమాగా సమాధానాలు చెబుతున్నారు. ఇలా పవిత్రమైన అమ్మవారి ఆలయం దగ్గర అసాంఘిక కార్యకలాపాలు మధ్యం అమ్మడం ద్వారా కొట్లాటలు జరిగుతూనే ఉంటాయి. సంబంధించిన ఎక్సైజ్ అధికారులు, ఎండోమెంట్ అధికారులు స్పందించి అధిక ధరలకు కట్టడి చేసి ఆలయ ప్రాంగణంలో ప్రశాంతమైన భక్తి భావనతో ఉండే వాతావరణం ఉండేవిధంగా చూసుకోవాలి అని భక్తులు కోరుతున్నారు.

## తేనెటీగలు కుట్టి యువకుడు మరణం



**అమ్రాబాద్ మేజర్‌న్యూస్:** మున్నూరు గ్రామానికి చెందిన యువకుడు తారక్ నాయక్ అనే యువకుడు తండ్రి పేరు సుక్య వయస్సు 22 సంవత్సరాలు పొలములో పని చేస్తున్న సమయములో తేనెటీగలు వచ్చి అతనిని కుటీనవి తారక్ అది తట్టుకోలేక పొలంలో కిందపడ్డాడును అచ్చంపేటకు తరలిసుడగా చనిపోయాడుఅతను అచ్చంపేట గవర్నమెంట్ హాస్పటల్ పోస్టుమార్టం చేసిన తర్వాత తల్లిదండ్రులకు అప్పజెప్పారు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు ఈ విషాదఛాయలు మున్నూరులో అల్ముకున్నాయి

## మిద్దెకూలి తృటిలో తప్పిన అవ్వ మనవడి ప్రాణం



**నర్వ మేజర్ న్యూస్:** బుధవారం రాత్రి కురిసిన భారీ వర్షానికి మట్టి ఇల్లు కూలి అవ్వ మనవడి ప్రాణాలు తృటిలో తప్పి బయటపడ్డారు. నర్వ మండల పరిధిలోని సిపూర్ గ్రామంలో బొంబాయి అమ్మక్క మనవడు చిన్న అంజనేయులు ఇద్దరు రాత్రి భోజనం చేసుకొని మట్టి ఇంట్లో నిద్రిస్తుండగా గాలి వానతో కూడిన భారీ వర్షం కురవడం గ్రహించిన ఆంజనేయులు నిద్రలేచి చూడగా మట్టి మిద్దెలో నుంచి మన్ను రాలుచున్నది గ్రహించి ఆంజనేయులు అవ్వ అయినా బొంబాయి అమ్మకను బయటకు తీసుకొని వచ్చిన తక్షణమే మట్టి ఇల్లు కుప్ప కూలడం జరిగింది. మట్టీఇలు కుప్పకూలిన శబ్దం విన్న ఇంటి పక్కల వారు వచ్చి చూడగా అవ్వ మనవడు వర్షంలో తడుస్తూ ఉండగా చూసిన జనాలు ఇదరిని తిసుకెలి వారి ఇంటిలో నివాసం కల్పించారు. మట్టి ఇంట్లో ఉన్నటువంటి వస్తువులు వంట సామాగ్రి మరియు దుస్తులు ఇంట్లో ఉన్న ప్రతి సామాను ధ్వంసం కావడం జరిగింది. దేవుడి కరుణతో బతికి బయటపడ్డ కుటుంబం రేకడుతెనే కానీ డొక్కాడని కుటుంబం, ఉన్న ఇల్లు పడిపాయే ఇంట్లో ఉన్న సామానుపాయ మనవడు పనిచేసి అవ్వని సాదుతూ జీవనం కొనసాగిస్తున్న ఆంజనేయులు కుటుంబాన్ని తక్షణమే ప్రభుత్వం ఆదుకుంటుందని గ్రామస్తులు ఆశిస్తున్నారు.

## మృతుని కుటుంబానికి మాజీ ఎంపీపీ జయప్రకాశ్ పరామర్శ



**వెల్దండ :** మండలం బొల్లంపల్లి గ్రామ పంచాయతి పరిధి లోనీ ఈద్దమ్మ గడ్డ తండా కు చెందిన నేనావత్ హుమీల్లీ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు. మృతీరాలి కుటుంబాన్ని మాజీ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీ నాయకులు జయప్రకాష్ పరామర్శించి ఓదార్చారు. అనంతరం మృతురాలి కుటుంబానికి రూ. 10 వేల ఆర్థిక సాయం అందజేశారు. అలాగే నేనావత్ మోత్యానాయక్ కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. పార్టీ పరంగా అన్ని విధాల అండగా ఉండి ఆదుకుంటామన్నారు. పరామర్శించిన వారిలో పార్టీ సీనియర్ నాయకులు రాజవర్ధన్ రెడ్డి, మాజీ సర్పంచ్ లాలు నాయక్, కొమ్ము ఆంజనేయులు వెంకటేష్ తదితరులు ఉన్నారు

# మాదాసి మాదారి కురువలకు సర్టిఫికెట్లు ఇప్పిస్తాం

## - కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చల్లా వంశీ చందర్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని మాదాసి, మాదారి కురువలకు ఎస్సీ సర్టిఫికెట్లు అందేలా కృషి చేస్తానని మహబూబ్ నగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం అభ్యర్థి చల్లా వంశీచందర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని రాజాపూర్ గ్రామంలోని షా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మాదాసి కురువ, మదారి కురువల ఆత్మీయ సమ్మేళనానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదాసి కురువ మాదాసి కురువలకు సర్టిఫికెట్లు వచ్చే విధంగా కృషి చేస్తానన్నారు. అనంతరం మాదాసి కురువ, మాదాసి కురువ వ్యవస్థాపక అధ్యక్షులు దిబ్బనకంటి రంగన్న మాట్లాడుతూ ఎస్సీ ఉపకులాల్లో సీరియల్ నెంబర్ 30 లో ఉన్నటువంటి మాదాసి మాదారి కురువల కు ఎస్సీ సర్టిఫికెట్లు ఇవ్వకుండా 70 ఏళ్ళుగా గత ప్రభుత్వాలు మోసం చేస్తూ ఈ కులాన్ని భూస్థాపితం చేసేలా గత ప్రభుత్వాలు రెవెన్యూ అధికారులు కుట్రలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కుల సర్టిఫికెట్ల జారీ విషయంలో ఆర్డిఓ నుంచి ఎమ్మార్వోకు బదిలీ చేయాలని సూచించారు. స్వాతంత్రం వచ్చి 70 సంవత్సరాలైనా మాదాసి మాదారి కురువలు విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాలలో అత్యంత వెనుకబాటుకు గురయ్యారని వారి హక్కులు అయినటువంటి కుల పత్రాలు జారీ చేసి తమ కులానికి న్యాయం చేయాలని కోరారు. దీనికి స్పందించిన చల్లా వంశీచందర్ రెడ్డి మాట్లాడుతూ తప్పకుండా మీ న్యాయబద్ధమైన డిమాండ్ అయినటువంటి మాదాసి కురువ ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు వచ్చేలా కృషి చేస్తానని ముఖ్యమంత్రి దృష్టికి సమస్యను తీసుకెళ్తానని మాదాసి, మాదారి కురువలకు న్యాయం చేస్తానని సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి, మాదాసి మాదారి కురువ ఎస్సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మె సత్తయ్య, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కురువ శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారి పర్వతాలు, సిపిఎం రాష్ట్ర నాయకులు కిల్లె గోపాల్, జాయింట్ సెక్రెటరీ రాజగిరి వెంకటేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొల్లాపూర్ స్వామి,నాగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి కత్తె శంకరయ్య, సీపీఎం బిజినేపల్లి మండల కార్యదర్శి కేశ చంద్రశేఖర్, పాండు తదితరులు పాల్గొన్నారు.

## ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు దృష్టి సారించాలి : ఉద్యాన అధికారి లక్ష్మణ్



**లింగాల ,మేజర్ న్యూస్:** ఆయిల్ ఫామ్ సాగుకు మన నేలలు అనుకూలమని దీర్ఘకాలిక ప్రయోజనాలు ఇచ్చే ఆయిల్ ఫామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలని ఉద్యాన అధికారి లక్ష్మణ్ అన్నారు. గురువారం అంబటిపల్లి గ్రామంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అచ్చంపేట డివిజన్, ఫ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సంయుక్త ఆధ్వర్యంలో వేసవిలో ఆయిల్ పామ్‌తోటలలో నీటి ఎద్దడికి గురి అవ్వకుండా తీసుకోవాల్సిన చర్యలు, ఆయిల్ పామ్ సాగు పై రైతులకు అవగాహన, శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు లాభసాటి అని రైతులు తప్పనిసరిగా పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. నూతన సాగు విధానాలపై రైతులు మొగ్గు చూపాలన్నారు. దీర్ఘకాలిక పంటలతో ఎక్కువ కాలం ఆదాయాన్ని పొందవచ్చన్నారు. దైనందిన జీవితంలో వంట నూనెల వినియోగం రోజురోజుకూ పెరుగుతుందన్నారు. రైతులు అవగాహన పెంచుకుని ఆయిల్ పామ్ పంటను సాగు చేస్తే లాభసాటిగా ఉంటుందన్నారు. ఎక్కువ కాలం దిగుబడి వస్తుందని, ఖర్చు తక్కువ అవుతుందని వివరించారు. రైతులు ముందుగా సాగు విధానాన్ని తెలుసుకోవాలని సూచించారు. డ్రిప్పు ఏర్పాటు చేసుకున్న వెంటనే మొక్కలు నాటుకోవాలని తద్వారా మొక్కల ఎదుగుదలలో ఎటువంటి తేడాలు ఉండవన్నారు. ప్రతిరోజు ఒక్కొక్క మొక్క కు 300 లీటర్లు నీటిని అందించాల్సి ఉంటుందన్నారు. ఈ పంటలు అంతర్ పంటలుగా వేరుశనగ పెసర్లు, ఉల్లి ,టమాటా, కూరగాయలు సాగు చేసుకోవచ్చని అన్నారు. పంట దిగుబడి నాలుగేళ్ల నుంచి మొదలై ఎకరానికి 10 నుంచి 12 టన్నుల దిగుబడి వస్తుందన్నారు. ఒక్క సారి పంట వేస్తే 30 సంవత్సరాల పాటు దిగుబడి వస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగుకు ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలను రైతులు సద్వినియోగపరచు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నాగార్జున రెడ్డి, ఆయిల్ ఫామ్ ఏరియా మేనేజర్ రాకేష్, క్లస్టర్ అధికారి దేవేందర్, ఏఈవో శివానంద్ తదితరులు పాల్గొన్నారు

## విద్యాశాఖ కమిషనర్ ను తొలగించాలి- టిఎస్ యుటిఎఫ్ వనపర్తి జిల్లా కమిటీ



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఉపాధ్యాయ పదోన్నతుల సంక్షోభానికి కారణమైన విద్యా శాఖ కమిషనర్ దేవసేనను వెంటనే తొలగించాలని టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎస్.రవిప్రసాద్ గౌడ్, ప్రధాన కార్యదర్శి డి.కృష్ణయ్య లు డిమాండ్ చేశారు.ఏప్రిల్ 8న ఎన్ సి టి ఈ నుండి వచ్చిన వివరణ లేఖను వెల్లడించకుండా రహస్యంగా ఉంచి ఉపాధ్యాయులందరినీ మానసిక ఆందోళనకు గురి చేయడం తో పాటు దరఖాస్తు చేయడం ద్వారా లక్షల రూపాయలు వృధా చేయించారని వారు ఆరోపించారు. ఎన్నికలు ముగిసేలోగా ఎన్‌సీటీఈ నుండి మరి కొన్ని అంశాలపై వివరణ తీసుకుని ఎన్నికలు ముగిసిన వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు పదోన్నతుల ప్రక్రియను చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. భాషా పండితులకు సంబంధించి కోర్టు మధ్యంతర ఉత్తర్వులను అమలు చేస్తూ వారికి టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, 2010 కి ముందు నియామకం అయిన ఎస్ జి టి లకు టెట్ నుండి మినహాయిస్తూ బదిలీల,పదోన్నతుల షెడ్యూలు విడుదల చేయాలని కోరారు. సెప్టెంబర్ లో బదిలీ అయిన ఉపాధ్యాయులను ఎన్నికలు ముగిసిన వెంటనే రిలీవ్ చేయాలని, విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి పాఠశాలల్లో విద్యా వాలంటీర్ల నియామకం చేసి ఉపాధ్యాయుల కొరత లేకుండా చూడాలని, పాఠశాలలో సర్వీస్ పర్సన్స్ ను నియమించాలని డిమాండ్ చేశారు.

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు శ్రీనివాస్ రాథోడ్‌కు సన్మానం



**లింగాల, మేజర్‌న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని ధారారం ఏజెన్సీ ప్రాంతానికి చెందిన మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ అనతి కాలంలోనే అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్ష పీఠం వరించడం పట్ల కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ గురువారం లింగాలలో ఆయనకు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ విద్యావంతుడైన డాక్టర్ శ్రీనివాస్ రాథోడ్ మాతృభూమి రుణం తీర్చుకోవడానికి గాను మండలంలో విస్తృతంగా సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ పార్టీలో చేరిన అనతి కాలంలోనే మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ఎనలేని సేవ చేశారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు రంగినేని శ్రీనివాసరావు సహకారంతో మారుమూల గిరిజన ప్రాంతంలో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ ప్రతిష్టపరిచారని తెలిపారు. ముఖ్యంగా ప్రజల చెంతకు కాంగ్రెస్ పార్టీ ఐదు న్యాయాల గ్యారెంటీ పత్రాన్ని ఇంటింటికి చేర్చడంలో జాతీయ స్థాయిలో నేషనల్ యూత్ కాంగ్రెస్ డోర్ టు డోర్ ఓటిపి డాష్ బోర్డు నందు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్ర పథాన చేర్చిన ఘనత శ్రీనివాస్ రాథోడ్ వల్లనే దక్కిందని ఇది నల్లమల ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇందిరమ్మ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య ,లక్ష్మణ్, వెంకటరమణ, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, యూత్ కాంగ్రెస్ లక్ష్మణ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## గాలివానకి నేలకొరిగిన విద్యుత్ స్తంభాలు





**దేవరకద్ర మేజర్‌న్యూస్:** బుధవారం అర్ధరాత్రి గురువారం తెల్లవారుజామున గాలివాన బీభత్సానికి దేవరకద్ర మండల పరిధిలోని బసాయపల్లి గ్రామానికి వెళ్లే రహదారిలో రోడ్డుపై ఉన్నటువంటి విద్యుత్ స్తంభం విరిగిపడి నెలకొరిగింది. వెంటనే స్థానిక గ్రామస్తులు విద్యుత్. ఏఈ. అధికారులకు సమాచారం ఇవ్వగా స్పందించిన అధికారులు. వారి. సిబ్బందులతో కలిసి నెలకొరిగిన స్తంభాలను వైర్లను సరిచేసరు.

## కవుల డైరెక్టరీకి వివరాలు ఇవ్వాలి

**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ఆత్మీయకవి మిత్రుల డైరెక్టరీని ప్రచురించెందుకు ఉమ్మడి జిల్లాలోని కవులు తమ వివరాలను అందించాలని తెలంగాణ సాహితి సంస్థ అధ్యక్ష కార్యదర్శులు ఎండి ఖాజా మైనద్దీన్, కొప్పోలు యాదయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఉర్దూ కవులందరూ తమ పేరు,ఊరు,తల్లిదండ్రుల పేర్లు పుట్టిన తేదీ, వృత్తి, విద్యార్హతలు, చిరునామా, ఈమెయిల్ అడ్రస్, సెల్ నెంబరు, కవిత్వం రాయడం ప్రారంభించిన తేదీ, వారి ఉత్తమమైన మూడు ముద్రిత రచనల పేర్లు,వారు పొందిన మూడు ఉత్తమమైన పురస్కారాలు బిరుదుల పేర్లతో పాటు ఒక ఫోటో జత చేసి పంపించాలని కోరారు. కవుల వివరాలు కొప్పోలు యాదయ్య ఇంటి నెంబర్ 8-55 మర్లు, మహబూబ్ నగర్, 509001, అడ్రసుకు లేదా ఎండి ఖాజా మైనద్దీన్ 9396626276, కొప్పోలు యాదయ్య 9494273703, ప్రమోద్ కుమార్ 9603387135 వాట్సప్ నంబర్లను సంప్రదించాలని పేర్కొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరికలు



**శ్రీరంగాపూర్ మేజర్‌న్యూస్:** శ్రీరంగాపురం మండలం నాగసానిపల్లి గ్రామం నుంచి ప్రజాప్రతినిధులు బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక నాయకుల ఆకాంక్ష మేరకు కాంగ్రెస్ పార్టీలో చేరారు. సోమవారం వనపర్తి పట్టణంలోని నంది హిల్స్ లో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన చేరికల కార్యక్రమంలో ఉమ్మడి పెబ్బేరు మండలం గొర్రెల కాపరుల సంఘం డైరెక్టర్ మండగిరి రాజశేఖర్ యాదవ్, నాగసానిపల్లి గ్రామ ఉపసర్పంచ్ మండగిరి సుజాతరాజశేఖర్ యాదవ్, వార్డు మెంబర్స్ గొల్లవాళ్ళ ఎల్లస్వామి నాయుడు , మండగిరి కురుమన్న యాదవ్, గోవిందమ్మారాముడు యాదవ్ నాయకులు ఉప్పరి వెంకటయ్య, మండగిరి శ్రీనివాసులు, మండగిరి శ్రీహరి, గొల్లవాలా విష్ణు నాయుడు , మజ్జరీ మద్దిలేటి యాదవ్, మజ్జరీ పరమేష్ యాదవ్, మజ్జరీ శివ యాదవ్, శ్రీధర్, తిరుపతి, ఇబ్రహీమ్, నూరుద్దీన్, బాలకృష్ణ, మహేష్, కోటేశ్వర్, వెంకటేష్, రవి మరియు తదితరులు దాదాపుగా 50 మందితో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువాలను కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ప్రతి ఒక్కరికి సమచితస్థానం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి గ్రామ కాంగ్రెస్‌నాయకులు గొల్లవాళ తిరుపతయ్య నాయుడు, మండగిరి గోవిందు యాదవ్, గొల్లవాలా దేవేంద్రం నాయుడు, శేఖర్,లోకేష్, మహేష్ మరియు పరుశురాం నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## మోదీ సభను విజయవంతం చేయండి

### - బిజెపి మండల అధ్యక్షుడు శ్రీనివాసులు



**కృష్ణ మేజర్ న్యూస్ :** పాలమూరు లోక్ సభ ఎన్నికల్ల నేపథ్యంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి డికె అరుణమ్మ మద ద్దతుగా నేడు శుక్రవారం నారాయణ పేట జిల్లా కేంద్రం లో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ భారీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప గురువారం పత్రిక సమావేశంలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 10 ఏండ్ల కాలంలో నరేంద్ర మోదీ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశాన్ని ప్రపంచానికే ఆదర్శంగా తీర్చిదిద్దిన ఘనత మోదీది అన్నారు. కావున మండల ప్రజలు, నాయకులు, కార్యకర్తలు పార్టీ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున సభకు తరలివచ్చి ఆ సభను విజయవంతం చేయాలన్నారు.

## 108 అంబులెన్స్‌లో సుఖప్రసవం



**లింగాల, మేజర్‌న్యూస్:** ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించడానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన 108 అంబులెన్స్ లో గర్భిణీ సుఖ ప్రసవం జరిగి బిడ్డను జన్మనిచ్చింది. మండల పరిధిలోని అప్పాయి పల్లి గ్రామానికి చెందిన కాట్రాజు మానస (23) నొప్పులతో బాధపడుతున్న గర్భిణీకి కాన్పు కోసం అచ్చంపేట ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో నొప్పులు అధికమైనట్లు 108 సిబ్బంది ఈఎంటీ లక్ష్మయ్య, పైలెట్ ఎండి ఖాజా తెలిపారు. అంబులెన్స్‌లో సకాలంలో వైద్య సేవలు అందించడంతో బిడ్డను జన్మనిచ్చిందని తల్లి బిడ్డలు క్షేమంగా ఉన్నారని వారు తెలిపారు.

## నేడు బిఆర్ఎస్ సమావేశం



**వడ్డేపల్లి మేజర్‌న్యూస్:** శాంతినగర్‌లోని భవాని ఫంక్షన్ హాల్ నందు బిఆర్ఎస్ కార్యకర్తల సమావేశం కలదు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి, ఎమ్మెల్యే విజయుడు నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ హాజరుకానున్నారు. కావున ఇట్టి సమావేశానికి ఉమ్మడి వడ్డేపల్లి మండలంలోని వివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమావేశానికి విచ్చేసి జయప్రదం చేయగలరని మాజీ జెడ్పిటిసి వడ్డేపల్లి శ్రీనివాసులు తెలిపారు.

## శ్రద్ధాంజలి గటించిన బిఆర్ఎస్ నాయకులు



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోని లంకాల్ గ్రామంలో గత 11 రోజుల క్రితం హఠాత్తుగా గుండెపోటుతో మాజీ సర్పంచ్ మరియు నర్వ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులు మండ్ల చిన్నయ్య ఆకస్మిక మరణం చెందడంతో నర్వ మండల బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులను తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఏకాదశి దినకర్మ కార్యక్రమంలో పాల్గొన్న నర్వ మండలం బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు లంకాల్ గ్రామంలోని మాజీ సర్పంచ్ కీర్తిశేషులు మండ్ల చిన్నయ్య స్వగృహానికి చేరుకుని ఆయన చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు.ఇట్టి కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నర్వ మండల అధ్యక్షుడు వి.మహేశ్వర్ రెడ్డి,సింగిల్ విండో చైర్మన్ ఎల్ శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ యం లక్ష్మన్న,నర్వ మండల బి.ఆర్.ఎస్ పార్టీ దళిత నాయకుడు దండు అయ్యప్ప,డాక్టర్ శంకర్, లంకాల్ శ్రీకాంత్ రెడ్డి,రాంపూర్ శంకర్,నర్వ అయ్యన్న,రాయికోడు కాజా,కొత్తపల్లి రాజా రెడ్డి, శేఖర్, జక్కన్న పల్లి లింగన్న,మొదలగు వారు పాల్గొన్నారు.

## శ్రీ కురుమూర్తి స్వామి హుండీ లెక్కింపు



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో వెలసిన శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం కు అమావాస్యను పురస్కరించుకొని భక్తులు స్వామివారి దర్శించుకొని కానుక రూపేనా హుండీ లో సమర్పించిన కానుకలను గురువారం దేవస్థానం ఈవో సి. మదనేశ్వర్ రెడ్డి ఆలయ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ సమక్షంలో హుండీ నీ లెక్కించారు రూ 7.42.073ల ఆదాయము వచ్చినట్లు ఈవో తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో సేవా సమితి సభ్యులు డి. వెంకటేశ్వర్ రెడ్డి అమ్మపురం భాస్కర్ ,దినేష్ మరియు డి. శ్రీనివాస్ రెడ్డి మరియు దేవాలయ అర్చకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదాలకు నిలయంగా బీటి రహదారి





**కౌకుంట్ల మేజర్ న్యూస్:** కౌకుంట్ల మండలంలోని వెంకటగిరి రైల్వే గేట్ దగ్గర రైల్వే అధికారులు రోడ్డు మరమ్మతులు నిర్వహిస్తామని రెండు నెలలు కావస్తుంది పనులు మొదలు పెట్టలేదు. రైల్వే గేట్ సమీపంలో పరిస్థితి ధారణంగా మారింది.ఈ సందర్భంగా వాహనదారులు పక్కదారితో వెళు న్నారు. వెంకటగిరి నుండి పేరుర్ గేటు వరకు వెళ్లే రహదారి అస్తవ్యస్తంగా ఉంది. రాత్రి పడ్డ వర్షానికి రోడ్డు మొత్తం గోతులు పడడంతో పాటు, రహదారిపై బురద నీళ్లతో, పాదాచారులు, వాహనదారులు ,ద్విచక్ర వాహనాలు, ఇతర వాహనాలపై వెళ్లే వారు తీవ్ర సమస్య ఎదుర్కొంటున్నారు. ప్రమాద భరితంగా ఉన్న ఈ రహదారిపై ఇప్పటికే పలువురు వాహనాలపై అదుపుతప్పి క్రిందపడడం జరిగింది. ఒక్క వర్షానికి ఇంత అధ్వాన పరిస్థితి అయింది, మున్ముందు వర్షాకాలం వస్తే రహదారి మొత్తం రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంటుంది. దీనిపై స్పందించకుంటే కౌకుంట్ల మండల ప్రజలు ఆందోళనకు దిగుతామని తెలిపారు. సంబంధిత అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని స్థానికులు ఆరోపించారు. సంబంధిత అధికారులు, రెవిన్యూ అధికారులు స్పందించి తక్షణం మరమ్మతులు చేపట్టాలని, అధికారులను ప్రజలు కోరుతున్నారు.

## పాలమూరు రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

### - రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ - ప్రిన్సిపాల్ సెక్రెటరీ టు గవర్నర్

### - సావనీరు పుస్తకావిష్కరణ



**పాలమూరు మేజర్ న్యూస్ :** వివిధ సామాజిక సేవా కార్యక్రమాల అమలు కు సంబంధించి మహబూబ్ నగర్ జిల్లా రెడ్ క్రాస్ పాలక కమిటీ చేస్తున్న కృషి అభినంద నీ యమని రాష్ట్ర రెడ్ క్రాస్ చైర్మన్ , విశ్రాంత ఐ ఎ ఎస్ అధికారి అజయ్ మిశ్రా , ప్రిన్సిపాల్ సెక్రెటరీ టు గవర్నర్ బుర్రా వెంకటేశం లు అన్నారు. రాజన్ భవన్ లో గురువారం జరిగిన ప్రపంచ రెడ్ క్రాస్ దినోత్సవ వేడుకల సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో గత మూడేళ్లు గా నిర్వహించిన సామాజిక సేవా కార్యక్రమాల పురోగతి పై ప్రత్యేకంగా రూపొందించిన సావనీర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్ క్రాస్ సేవలు మరింతగా విస్తరించాలని పిలుపునిచ్చారు. రెడ్ క్రాస్ కు సంబంధించి ఏడు ప్రాథమిక సూత్రా లైన మానవత్వం, నిష్పాక్షికత, తటస్థత, స్వాతంత్ర్యం, స్వచ్ఛంద సేవ, ఐక్యత మరియు సార్వత్రికత వంటి వాటిని పెంపొందించడం కోసం పాలక కమిటీ లు పనిచేయాలని సూచించారు ముఖ్యంగా యూత్ రెడ్ క్రాస్, జూనియర్ రెడ్ క్రాస్ లను బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ టు గవర్నర్లు భవాని శంకర్, రఘు ప్రసాద్, రెడ్ క్రాస్ సెక్రటరీ జనరల్ మదన్ మోహన్ రావు, ఏ ఓ కోటి రెడ్డి, రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్, రాష్ట్ర , జిల్లా మేనేజింగ్ కమిటీ సభ్యులు లయన్ రమణయ్య, రాష్ట్ర వై ఆర్ సి, జె ఆర్ సి కో ఆర్డినేట ర్లు రమేష్, శ్రీనివాసులు జిల్లా యం సి మెంబర్లు తిరుపతి రెడ్డి,బాబుల్ రెడ్డి ,జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త అశ్విని చంద్రశేఖర్ వివిధ జిల్లాలకు చెందిన రెడ్ క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఏదులలో టిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి చేరిక



**గోపాలపేట మేజర్ న్యూస్:** ఏదుల గ్రామంలో గురువారం రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ జి చిన్నారెడ్డి ఏఐసిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల్ల ఆదిత్య రెడ్డి ఆధ్వర్యంలో టిఆర్ఎస్ పార్టీ నుండి జిల్లెల్ల శ్రీనివాస్ రెడ్డి తో పాటు దాదాపు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్ యాదవ్ గోపాలపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుండ్రాతి గణేష్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ జిల్లెల్ల ప్రవీణ్ రెడ్డి ఉన్నారు

## అనుమతి లేకుండా ఎన్నికల ప్రచార ప్రకటనలు ప్రచురించకూడదు

### - కలెక్టర్ ఉదయ్ కుమార్

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టరేట్లో గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ%-%-01 లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా ఎన్నికల రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, తెలిపినారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసీఎంసీ) అనుమతి లేకుండా పోలింగ్ రోజున, అలాగే పోలింగ్ కు ఒక రోజు ముందు అనగా ఈ నెల 12, 13వ తేదీలలో ప్రింట్ మీడియాలో ఎలాంటి ఎన్నికల ప్రచార ప్రకటనలను ప్రచురించకూడదని నాగర్ కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్, గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వివిధ రాజకీయ పక్షాలు, అభ్యర్థులు, ఇతరులు ఎవరైనా సరే ముందస్తుగా ఎంసీఎంసీ ద్వారా అనుమతి కోసం దరఖాస్తు చేసుకుని ధ్రువీకరణ పొందాలని సూచించారు. లేనిపక్షంలో ఎన్నికల కమిషన్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 324 ప్రకారం తనకున్న అధికారాలను వినియోగిస్తూ తగు చర్యలు చేపట్టేందుకు అవకాశం ఉందన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఈ నెల 12, 13 తేదీలలో ప్రింట్ మీడియాలో (ఆయా పత్రికలలో) ఎన్నికల ప్రచార ప్రకనటలు ప్రచురితం చేయదలచిన వారు తప్పనిసరిగా జిల్లా కలెక్టరేట్లో గ్రౌండ్ ఫ్లోర్లో ఉన్న జీ%-%-01 లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ) ద్వారా ముందస్తు అనుమతి తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించే రీతిలో ఆవేశపూరితమైన, తప్పుదోవ పట్టించే, ద్వేషపూరిత ప్రకటనలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి ఇవ్వబడదని స్పష్టం చేశారు.

## తాగునీరు లేక ఇబ్బంది పడుతున్న కిష్టాపూర్ ఎస్సీ కాలనీవాసులు



**ధన్వాడ మేజర్ న్యూస్:** ధన్వాడ మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో తాగడానికి మంచినీటి కొరకు ఎన్నో ఇబ్బందులు పడుతున్న ఎస్సీ కాలనీ ప్రజలు. మూడు రోజుల నుండి మిషన్ భగీరథ నీళ్లు రావడం లేదు తాగడానికి నీళ్లు లేక బోరు దగ్గర తెచ్చుకో వడానికి పోతే కరెంటు లేక కరెంటు కొరకు ఎదురుచూస్తున్న ఎస్సీ కాలనీ ప్రజలు. అధికారులు వెంటనే స్పందించి మిషన్ భగీరథ నీళ్లు వచ్చేటట్లు చేయాలని అధికారులను ప్రజలు కోరుతున్నారు

## ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆరెస్‌లో చేరిన మల్లారెడ్డిపల్లి గ్రామస్థులు



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్ :** నవాబుపేట మండలం పరిధిలోని మల్లారెడ్డిపల్లికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గురువారం మహబూబ్నగర్ పార్లమెంట్ అభ్యర్థి మన్నే శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం నమ్మించి ప్రజలను మోసం చేసిందని ఆరు గ్యారెంటీలు ఆమలు చేయలేదని తీవ్ర మనస్థాపనతో కాంగ్రెస్ పార్టీని వీడి బిఆర్ఎస్ పార్టీతోనే ప్రజలకు శ్రీరామరక్ష అని అన్నారు .పార్లమెంట్ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.పార్టీలో చేరిన వారు పడమటి నరసింహులు, కల్మకల్లా విష్ణు, కల్మకల్లా నారాయణ, డి రామచంద్రయ్య, పడమటి సుధాకర్, రామచంద్రయ్య, ఆంజనేయులుతో పాటు పలువురుబీఆర్ఎస్ పార్టీలో చేరారు.

## నేటి సీయం రేవంత్ సభను జయప్రదం చేయండి : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్,మేజర్ న్యూస్:** మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని ఎల్లమ్మకుంట రోడ్ లో పార్లమెంట్ అభ్యర్థి చల్లా వంశీచంద్ రెడ్డికి మద్దతుగా నిర్వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగసభకు పెద్దఎత్తున నియోజకవర్గవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చి విజయవంతం చేయాలని మఖ్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి కోరారు. అధికారంలోకి వచ్చిన నాలుగున్నర నెలల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకే సిలిండర్, పది లక్షలకు రాజీవ్ ఆరోగ్యశ్రీ పెంపు, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంట్ లాంటి గ్యారెంటీలను కాంగ్రెస్ పార్టీ అమలు చేసిందన్నారు. రైతుభరోసాకింద రైతులందరి అకౌంట్లలో నిధులు జమ చేశామని, ఆగస్ట్ 15వ తేదీలోపు 2 లక్షల రైతు రుణమాఫీ సైతం చేస్తున్నామని అన్నారు. కేవలం ఈదురుగాలులకు కరెంట్ స్థంభాలు పడిపోయి కరెంట్‌పోతే...వాటిని కరెంట్ కోతలుగా బీఆర్ఎస్ విమర్శిస్తోందని, ఇలాంటి వాటికి మఖ్తల్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డి సమాధానం చెబుతారని అన్నారు. శుక్రవారం సాయంత్రం 3.30 గంటలకు నిర్వహించనున్న బహిరంగసభకు పెద్దఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు ప్రశాంత్ రెడ్డి, నేతలు బాలక్రిష్ణారెడ్డి, పోలీస్ పటేల్ చంద్రశేఖర్ రెడ్డి, గవినోళ్ల గోపాల్ రెడ్డి, ఎ.రవికుమార్, చెన్నయ్య సాగర్, అయూబ్ ఖాన్, కల్లూరి గోవర్దన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వాళ్ళ మోసపూరిత మాటలను నమ్మకండి

**- కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మరోసారి మోసపోకండి**
**- మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్**



**మహమ్మదాబాద్ మేజర్‌న్యూస్:** మహమ్మదాబాద్ మండల పరిధిలో నంచర్ల గేట్ పల్లవి ఆడిటోరియంలో బిఆర్ఎస్ పార్టీ ప్రజాఆశీర్వాద సభను నిర్వహించింది. ఈసభకు ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాలు చేసి, సమ్మెలు చేసి, కొట్లాడి బలిదానాలు చేసి తెచ్చుకున్న తెలంగాణను పది సంవత్సరాలు టిఆర్ఎస్ పార్టీ ద్వారా కేసీఆర్ ప్రభుత్వం పరి పాలించి ఎంతో అభివృద్ధి చేశారు. దేశంలోనే తెలంగాణను అన్ని రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకొని పరిపాలించే స్థాయికి మన తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లింది కల్వకుంట్ల కేసీఆర్ ప్రభుత్వం.అట్లాంటి ప్రభుత్వాన్ని మనం ఈరోజు దూరం చేసుకుని ఎంతో బాధపడుతున్నాము. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ వారు 6 గ్యారంటీలు అని ప్రజలను మభ్యపెట్టి మోసం చేశారు. ఇప్పటివరకు రైతుల కు రైతుబంధు వేయలేదు, రుణమాఫీ చేస్తామని ఇప్పటివరకు రుణమాఫీ లేదు. డిసెంబర్ లోనే రుణమాఫీ చేస్తామని మళ్లీ రైతులు వెళ్లి రెండు లక్షలు రుణాలు తెచ్చుకోవాలని చెప్పి రైతులని అప్పులు పాలు చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ. ఇప్పుడు ఆగస్టు 15 వరకు రుణమాఫీ కచ్చితంగా చేస్తామని దేవుళ్లపై ఒట్టేసిచెబుతున్నా సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మకండి. ఆగస్టులో పంచాయతీ ఎన్నికలని, జిల్లా పరిషత్ ఎన్నికలని అప్పుడు కూడా రుణమాఫీ చేయడు. ఇప్పుడు పార్లమెంట్ ఎన్నికలలు ఉన్నందున ప్రజలను మళ్లీ మభ్య పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుంది. కాబట్టి వారి మాటలు నమ్మి మరోసారి మోసపోకండి. దేశంలోనే ఎక్కడలేని విధంగా రైతుబంధు పథకం తెచ్చింది కేసీఆర్, కల్యాణ లక్ష్మి, రైతు బీమా, దళిత బంధు లాంటి అన్ని పథకాలను కాంగ్రెస్ పార్టీ నిలిపివేసింది. ఇప్పటివరకు ఏ ఒక పథకం ఏ ఒక్క లబ్ధిదారునికి అందించలేదు. కాబట్టి కాంగ్రెస్ పార్టీ భాగవతం ఇప్పటికైనా అర్థం చేసుకోండి. ఇక బిజెపి పార్టీ విషయానికి వస్తే నల్లధనాన్ని నిర్మూలించి ప్రతి ఒక్క పేద వాడి అకౌంట్లో 15 లక్షలు వేస్తానని నరేంద్ర మోడీ మాట ఇచ్చి ఏ ఒక్కరికి ఇయ్యలేదు. ఇప్పుడు మనమందరం చందాలు వేసి కట్టిన రామ మందిరం ని చూపి ఓట్లు అడగడానికి వస్తున్నారు. కాబట్టి ఈసారి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ వాళ్లు, బిజెపి పార్టీ వాళ్లుఎన్ని చెప్పినా మీ ఓటు మాత్రం కారు గుర్తు పైనే వేసి చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ని అధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్, మాజీ శాసన మండల చైర్మన్ స్వామి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కొప్పుల అనిల్ రెడ్డి, జెడ్పిటిసి శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ మాధవి, మాజీ ఎంపీపీ అనురాధ, మాజీ జెడ్పిటిసి లక్ష్మి, మండల అధ్యక్షుడు బిక్షపతి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, యువకులు పెద్దలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లో ప్రైవేటు వ్యాపారుల తిష్ట

**- పట్టించుకోని అధికారులు, ప్రజాప్రతినిధులు**



**బాలానగర్ మేజర్ న్యూస్:** బాలానగర్ తాసిల్దార్ కార్యాలయాల ప్రాంగణంలో కొందరు ప్రైవేటు వ్యక్తులు డబ్బాలను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకుంటూ తిష్ట వేశారు. అధికారికంగా ఎలాంటి అనుమతులు లేకున్నా.. పైరవీలు చేసి డబ్బాలను ఏర్పాటు చేసుకొని వ్యాపారానికి కొనసాగిస్తున్నారని పలువురు బాహాటంగానే విమర్శిస్తున్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో ప్రైవేటు వ్యక్తులు డబ్బాలను ఏర్పాటు చేసి వ్యాపారం చేసుకునేందుకు ఎలాంటి అవకాశం లేదు. ఇలాంటి ప్రైవేటు దందాలకు అధికారులు కూడా అనుమతి ఇవ్వాల్సిన అవసరం అంతకన్నా ఉండదు. కానీ బాలానగర్ తాసిల్దార్ , ఎంపీడీఓ ప్రాంగణంలో ఒక్కొక్కటిగా ప్రైవేట్ డబ్బాలు వెలిసి తమదైన శైలిలో పాగా వేస్తుండడంపై మండల వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు తాము కూడా నిరుద్యోగులమే తమకు కూడా తాసిల్దార్ కార్యాలయ ప్రాంగణంలో డబ్బా పెట్టుకునేందుకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇలా ప్రభుత్వ కార్యాలయాలు ప్రభుత్వ భూములలో ప్రైవేట్ వ్యక్తుల పాత్ర పెరిగిపోతే సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు ఏం చేస్తున్నారని పలువురు నిరుద్యోగులు ప్రశ్నిస్తున్నారు. తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం వ్యవసాయ తదితర కార్యాలయంలో ఇలాంటి ప్రైవేట్ వ్యక్తుల పైరవీలే అధికంగా ఉన్నాయని, ప్రజలు మండల కార్యాలయాలకు ఏ పని మీద వెళ్లినా ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సిన పరిస్థితి దాపురించిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రభుత్వ కార్యాలయాల ప్రాంగణాల్లో డబ్బాలు ఏర్పాటు చేసి ప్రైవేటు దందా చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకొని డబ్బాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిచో నిరుద్యోగులంతా తాసిల్దార్ కార్యాలయం ముట్టడి చేపడుతామని పలువురు హెచ్చరిస్తున్నారు.

## వారంలోపు పైపులని మారుస్తాం

**- మున్సిపల్ ఏఈ మేఘనాథ్ గౌడ్**



**అల్లంపూర్ మేజర్ న్యూస్:** వారం రోజుల్లోపు డ్రైనేజీ లో ఉన్న మిషన్ భగీరథ పైపులను మారుస్తామని అల్లంపూర్ మున్సిపల్ మేఘనాథ్ గౌడ్ అన్నారు. గురువారం రోజు మున్సిపాలిటీలోని అంబేద్కర్ కాలనీలో గత కొన్ని సంవత్సరాలుగా డ్రైనేజీలో ఉన్న మిషన్ భగీరథ పైప్లైన్ల ద్వారా ప్రజలకు నీటిని సరఫరా చేస్తున్నారు. ఇట్టి పైప్లైన్ల ద్వారా వచ్చే మిషన్ భగీరత నీరు డ్రైనేజీలో కలుస్తామైతే ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతారని మున్సిపల్ కమిషనర్ సరస్వతి గత కొన్ని రోజుల క్రితం పైపులైను పరిశీలించడానికి వచ్చిన జిల్లా కలెక్టర్ ఆదేశాలతో గురువారం మున్సిపల్ కమిషనర్ను పైప్ లైన్లు పరిశీలించాలని ఆదేశాలు ఇవ్వడంతో పైపులైన్లను పరిశీలించిన ఏ ఈ త్వరలోనే పేరుకుపోయిన డ్రైనేజీ పైపులను తీసివేసి పక్కనే జెసిబి తో కాలువను తవ్వించి నూతన పైపులైన్లు వేయిస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు. స్పందించిన కమిషనర్ కు జిల్లా కలెక్టర్ కు కాలనీ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


## విలేకరులు కావలెను

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా :
హన్వాడ, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, కోస్గి టౌన్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757